# యషువ మెస్సీయ సబ్బాతున కూడుకున్న, బోధించిన, స్వస్థపరిచిన సువార్తలన్నిటిలోని రిఫరెన్సులు ఇస్తున్నాను, చూడండి.

లూకా 4:16 "ఆయన తాను పెరిగిన నజరేతుకు వచ్చెను, తన వాడుక చొప్పున సబ్బాత్ దినమున సమాజమందిరములోనికి వెళ్లి"

📖 మత్తయి సువార్తలో: **మత్తయి 12:1-8 - సబ్బాతున పొలములో శిష్యులు వెన్నులు త్రుంచినప్పుడు, యషువ సబ్బాతుకు ప్రభువు అని చెప్పెను**

**మత్తయి 12:9-14 - సబ్బాతున సమాజమందిరములోనికి వెళ్లి ఊచచేయి గలవానిని స్వస్థపరిచెను. "సబ్బాత్ దినమున మేలుచేయుట ధర్మమే" అని చెప్పెను**

**మత్తయి 24:20 - "మీ పారిపోవుట చలికాలమందైనను సబ్బాత్ దినమందైనను సంభవింపకుండునట్లు ప్రార్థించుడి" - భవిష్యత్తులో కూడా సబ్బాత్ ఉంటుంది అని చెప్పెను**

📖 మార్కు సువార్తలో: **మార్కు 1:21 - "వారు కపెర్నహూములోనికి వెళ్లిరి; వెంటనే ఆయన సబ్బాత్ దినమున సమాజమందిరములోనికి వెళ్లి బోధించెను"**

**మార్కు 1:23-27 - అదే సబ్బాతున సమాజమందిరములో అపవిత్రాత్మ పట్టినవానిని విడిపించెను**

Isaac E. Kusuma

**మార్కు 1:29-31 - సబ్బాతున సమాజమందిరమునుండి వచ్చి, సీమోను అత్తను స్వస్థపరిచెను**

**మార్కు 2:23-28 - సబ్బాతున పొలములో శిష్యులు వెన్నులు త్రుంచినప్పుడు, "మనుష్యకుమారుడు సబ్బాతునకును ప్రభువైయున్నాడు" అని చెప్పెను**

**మార్కు 3:1-6 - మరల సబ్బాతున సమాజమందిరములోనికి వెళ్లి ఊచచేయి గలవానిని స్వస్థపరిచెనుమార్కు 6:2 - "సబ్బాత్ దినము వచ్చినప్పుడు ఆయన సమాజమందిరములో బోధింప నారంభించెను"**

📖 **లూకా సువార్తలో: లూకా 4:16 - "ఆయన... తన వాడుక చొప్పున సబ్బాత్ దినమున సమాజమందిరములోనికి వెళ్లి, చదువుటకు నిలువబడెను" - యెషయా గ్రంథం చదివెను**

**లూకా 4:31 - "ఆయన గలిలయలోని కపెర్నహూము అను ఊరికి వచ్చి, సబ్బాత్ దినమున వారికి బోధించుచుండెను"**

**లూకా 4:33-37 - అదే సబ్బాతున సమాజమందిరములో అపవిత్ర దయ్యపు ఆత్మ పట్టినవానిని విడిపించెనులూకా 4:38-39 - సబ్బాతున సమాజమందిరమునుండి వచ్చి, సీమోను అత్తను స్వస్థపరిచెను**

**లూకా 6:1-5 - రెండవ మొదటి సబ్బాతున పొలములో వెళ్తుండగా శిష్యులు వెన్నులు త్రుంచిరి**

**లూకా 6:6-11 - మరియొక సబ్బాతున ఆయన సమాజమందిరములోనికి వెళ్లి బోధించెను; కుడిచెయ్యి ఊచపడినవానిని స్వస్థపరిచెను**

**లూకా 13:10-17 - సబ్బాత్ దినమున ఆయన సమాజమందిరములలో ఒకదానిలో బోధించుచుండగా, 18 సంవత్సరములు కుంటివారైన స్త్రీని స్వస్థపరిచెను**

Isaac E. Kusuma

లూకా 14:1-6 - సబ్బాత్ దినమున పరిసయ్యులలో ఒక ప్రధానుని యింట భోజనమునకు వెళ్లి, జలోదర రోగిని స్వస్థపరిచెను

లూకా 23:56 - ఆయన శిష్యురాండ్రు ఆజ్ఞ చొప్పున సబ్బాత్ దినమున విశ్రమించిరి - యషువ సమాధిలో ఉన్నప్పుడు కూడా

📖 యోహాను సువార్తలో: యోహాను 5:1-18 - సబ్బాత్ దినమున బేతెస్డ కోనేటియొద్ద 38 సంవత్సరముల రోగిని స్వస్థపరిచెను. యూదులు ఆయనను హింసించిరి

యోహాను 7:21-24 - "నేను సబ్బాత్ దినమున ఒక కార్యము చేసితిని గనుక మీరందరు ఆశ్చర్యపడుచున్నారు" అని చెప్పెను

యోహాను 9:1-16 - సబ్బాత్ దినమున పుట్టు గ్రుడ్డివానిని బురద చేసి స్వస్థపరిచెను. పరిసయ్యులు "ఈ మనుష్యుడు దేవుని యొద్దనుండి వచ్చినవాడు కాడు, ఏలయనగా సబ్బాత్ దినమును ఆచరించడు" అనిరి, మొత్తం లెక్క:

యషువ మెస్సీయ సబ్బాతున:

✅ 7 సార్లు సమాజమందిరంలో బోధించాడు

✅ 7 సార్లు సబ్బాతున స్వస్థతలు చేశాడు

✅ 1 సారి "సబ్బాతుకు ప్రభువు" అని ప్రకటించాడు

✅ 1 సారి భవిష్యత్తులో కూడా సబ్బాత్ ఉంటుంది అని చెప్పాడు

మొత్తం 20+ సార్లు సువార్తలలో యషువ మెస్సీయ సబ్బాతును ఆచరించినట్టు ఉంది

లూకా 4:16 "తన వాడుక చొప్పున" -,

Isaac E. Kusuma

ఇది యషువకు అలవాటు, ఆచారం!1 పేతురు 2:21 "క్రీస్తు కూడ మీ కొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచిపోయెను"

యషువ మెస్సీయ అడుగుజాడలు - సబ్బాత్ దినమున ఆరాధన! యోహాను 14:15 "మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలను గైకొందురు", ఇప్పుడు చెప్పు - యషువను పోలి నీవు కూడా సబ్బాతున ఆరాధించాలని అనుకుంటున్నావా? అయితే సబ్బాతును పాటించు.

బ్రదర్: ఐజక్ ఇ. కుసుమ

98493 85038

Isaac E. Kusuma